
ఆల్విన్ కాలనీ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ నేతలు


బాబు జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి


సూరారం మెయిన్ రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో నిర్వహించిన జగ్జీవన్‌రాం జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు

# జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

- ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు గాంధీ, కేపీ వివేకానంద్, కృష్ణారావు, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, నాయకులు


మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు


కూకట్‌పల్లి ప్రకాశ్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

మియాపూర్/దుండిగల్/కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట/బాలానగర్/మూసాపేట/కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 5 : దేశ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహా యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడిగా బాబూ జగ్జీవన్ రామ్ చరిత్ర పుటల్లో నిలిచి పోయారని, ఆయన దేశ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతిని సందర్భంగా వారు ఆయా ప్రాంతాల్లోని జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

❖ వివేకానందనగర్ డివిజన్ ఆర్‌పీ కాలనీలో డాక్టర్ జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్, జ్యోతి రావ్ పూలే విగ్రహాలకు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి, ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్‌లో వారి కాంస్య విగ్రహాలకు పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నేతలు రంగారావు, సంజీవరెడ్డి, భాస్కర్‌రావు, చంద్రకాంత్‌రావు, హరినాథ్, బాబూరావు, లింగయ్య, ఆంజనేయులు, కృష్ణ, కిరణ్ , జిల్లా గణేష్, కాశీనాథ్, శ్రీనివాస్, ముజీబ్, ఖైసర్, సమ్మద్‌బాయ్, ఖాజా, మల్లేష్, సాయి, నాగరాజు, సలీం, వెంకటేశ్ , నాగభూషణం, కలీం, ప్రదీప్‌రెడ్డి, రవి, సంగారెడ్డి, సావిత్రి, గణిత, నస్రీన్ పాల్గొన్నారు.

❖ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యువనేత దొడ్ల రామకృష్ణ, భాస్కర్, రవి, యాదగిరి పాల్గొన్నారు.

❖ వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఆర్ పీ కాలనీలో జగ్జీవన్ రామ్‌తోపాటు డాక్టర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాలకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ నివాళులర్పించారు.

❖ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంటసర్కిల్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నేతలు పాల్గొని జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

❖ కుత్బుల్లాపూర్ విలేజ్‌తో పాటు సూరారం డివిజన్ పరిధి మెయిన్ రోడ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ భవన్‌లో నిర్వహించిన బాబు జగ్జీవన్‌రామ్ జయంతికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.


❖ దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన బాబుజగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణరావు పాల్గొని జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నర్సింహులు, ఎన్విరానమెంట్ ఇంజినీర్ సాత్విక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

❖ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గాంధీనగర్‌లో జరిగిన జయంతి వేడుకల్లో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి పాల్గొని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

❖ బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డిలు హాజరై బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి వార్డు కార్యాలయ ప్రాంగణం వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ నివాళులర్పించారు. ఫతేనగర్ ఎల్బీఎస్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ నివాళులర్పించారు. బాలానగర్‌లో కాంగ్రెస్ ఇన్‌చార్జీ బండి రమేశ్, హెచ్ఏఎల్‌లో పరిశ్రమలో కార్మికులు బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫతేనగర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పారిశుధ్య కార్మకులతో కలిసి రెవెన్యూ ఉద్యోగుల సంఘం నేత గోల్కొండ సతీశ్ నివాళులర్పించారు.

❖ మూసాపేట : దేశ ఉప ప్రధానిగా డాక్టర్ జగ్జీవన్‌రామ్ ఎనలేని సేవలందించారని, ఆయన దళితుల సంక్షేమ కోసం పరితపించే వారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొనియాడారు. మూసాపేట డివిజన్ పరిధి గూడ్స్ షెడ్ రోడ్డులో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ జయంతికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి హాజరై జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ప్రభకర్, నపారి చంద్రశేఖర్, తుకారాం, విష్ణు, రవిసింగ్, వెంకటస్వామి, రమేశ్, రవి, సుకన్య పాల్గొన్నారు.

❖ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి ప్రకాశ్‌నగర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే కృష్ణారావు, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బాబూరావు, దళిత ఐక్యవేదిక నేతలు ఉన్నారు.


కూకట్‌పల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పిస్తున్న దళిత ఐక్య వేదిక నేతలు చంద్రశేఖర్ తదితరులు


వివేకానందనగర్ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి, బీఆర్ఎస్ నేతలు


కుత్బుల్లాపూర్ విలేజీలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు


వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఆర్‌పీకాలనీలో జగ్జీవన్‌రామ్‌తోపాటు అంబేద్కర్ కాంస్య విగ్రహాలకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ తదితరులు


నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి,రాజీవ్ గాంధీనగర్‌లో జరిగిన జయంతిలో పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి తదితరులు


ఫతేనగర్‌లో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహిస్తున్న రెవెన్యూ ఉద్యోగుల సంఘం నేత గోల్కొండ సతీశ్, కార్మికులు


కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలతో నివాళులర్పిస్తున్న జడ్సీ అభిలాష, ఎస్ఈ చిన్నారెడ్డి, డీసీలు


హెచ్ఏఎల్‌లో జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న ఉద్యోగులు


ఫతేనగర్‌లో జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ : ఎమ్మెల్యే గాంధీ



రంజాన్ మాసం లో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్‌లో సాజిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్ – ఏ – ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. *– కొండాపూర్, ఏప్రిల్ 5*

## నేడు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం

దుండిగల్, ఏప్రిల్ 5: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రగతినగర్‌లోని శ్రీకృష్ణాగర్డేన్స్‌లో ఉదయం 10:30 నుంచి జరుగనున్న ఈ సమావేశానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కేపీ.వివేకానంద్, అరికెపూడి గాంధీతోపాటు మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం



ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నానని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 7వ డివిజన్‌లోని 191లో శుక్రవారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్ల మధ్యన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పరిశీలించిన ఆయన పారిశుధ్య సిబ్బందిచే శుభ్రం చేయించారు.కార్యక్రమంలో పలువురు అపార్ట్‌మెంట్ వాసులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. *– దుండిగల్, ఏప్రిల్ 5*


## మెడికవర్ దవాఖానలో బ్యాలెన్సింగ్ రెస్పాన్సిబిలిటీ



వైద్య పరమైన నిర్లక్ష్యం, ఆరోగ్య సంరక్షణ పద్ధతులను నియంత్రించే చట్టపరమైన విధానాలకు సంబంధించిన అంశాలపై హైటెక్‌సిటీలోని మెడికవర్ దవాఖానలో శుక్రవారం ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ సహకారంతో 'బ్యాలెన్సింగ్ రెస్పాన్సిబిలిటీ : మెడిసిన్, లా అండ్ మెడికల్ నెగ్లిజెన్స్' అంశంపై సదస్సును నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి, తెలంగాణ, ఉత్తరాఖండ్ రాష్ట్రాల మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రఘువేంద్రసింగ్ చౌహాన్‌లు హాజరయ్యారు. సదస్సులో భాగంగా వైద్య పరమైన నిర్లక్ష్యం, ఆరోగ్య సంరక్షణ పద్ధతులను నియంత్రించే చట్టపరమైన విధానాలకు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. *– కొండాపూర్, ఏప్రిల్ 5*

# రాగిడి లక్ష్మారెడ్డి విజయం ఖాయం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


కూకట్‌పల్లి రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు,ఎంపీ అభ్యర్థి రాగిడి


ఇఫ్తార్ విందులో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 5: మల్కాజిగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి రామాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల కాలంలో అద్భుతంగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దేనన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్**

అల్లాపూర్,ఏప్రిల్5:అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి, ఓట్లు వేయించుకుని తీరా గెద్దెనెక్కాక కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి అన్నారు. రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ముగుస్తుండటంతో చివరి శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మేడ్చల్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్‌గౌసుద్దీన్‌తో కలిసి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలించాలని ప్రజలకు లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సమాజానికి సేవలందించే ఇంజినీర్లను తీర్చిదిద్దాలి

### ఏఐసీటీఈ చైర్మన్ సీతారామ్

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 5 : సమాజానికి సేవలందించే గొప్ప ఇంజినీర్లను తీర్చిదిద్దాలని ఏఐసీటీఈ చైర్మన్ సీతారామ్ అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఆడిటోరియంలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంగ్(సాంకేతిక విద్య) తెలంగాణ రాష్ట్రం అసోసియేషన్, జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో నావిగేటింగ్ ది అపార్చునిటీస్ ఇన్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ ఫ్యూచర్ భారత్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏఐసీటీఈ చైర్మన్ టి.జి.సీతారామ్, ఏబీఆర్ఎస్ఎం ఆల్ ఇండియా జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుట్టా లక్ష్మణ్, వర్సిటీ వైస్ చాన్సలర్ కట్టా నర్సింహా రెడ్డి, ఎంఎన్ఐటీ ప్రొఫెసర్ ఎస్.కె.మాలిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధ్యాపకులు విద్యార్థులకు సహాయ సహకారాలందిస్తూ సమాజంలో ఉత్తమ ఇంజినీర్‌గా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఏఐసీటీఈ చైర్మన్ సీతారామ్, వర్సిటీ వైస్ చాన్సలర్ నర్సింహారెడ్డి తదితరులు

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్

దుండిగల్, ఏప్రిల్ 5: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీజేపీకి గట్టిషాక్ తగిలింది. పార్టీరాష్ట్ర నాయకుడు, ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసి ద్వితీయస్థానంలో నిలిచిన కూన శ్రీశైలంగౌడ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేశారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ శ్రీశైలంగౌడ్‌కు పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానంచారు. ఆయనతోపాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ రాముగౌడ్, కూన సోదరుడు శ్రీనివాస్‌గౌడ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన మల్కాజిగిరి స్థానం ఆశించినప్పటికీ అధిష్టానం మాత్రం ఆ సీటును మాజీ మంత్రి ఈటలకు కట్టబెట్టింది. శ్రీశైలంగౌడ్ కాంగ్రెస్ కుండువా కప్పుకోవడంతో బీజేపీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలిందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

**PUBLIC NOTICE**

The general public is hereby informed at large that my client AYESHA BANU, D/o. Ahmed Sayeed, Aged about 42 years, Occ: Private Employee, R/o. H.No. 13-1-212, Plot No. 114, Balaji Swarnapuri Colony, Balanagar Mandal, Greater Hyderabad Municipal Corporation, Kukatpally Circle, Hyderabad (TS) is the owner and peaceful processor of a portion of house i.e., First Floor admeasuring built up area 1500 Sq.feet along with an undivided share of land admeasuring 91.5 Sq.yards or 76.49 Sq.meters out of 183 Sq.yards, bearing H.No. 13-1-212, Plot No. 114 (Old Sy.No. 132 of Yousufguda Village and New Sy.No. 32/34 of Babbuguda Village) Balaji Swarnapuri Colony, Balanagar Mandal, Greater Hyderabad Municipal Corporation, Kukatpally Circle, Hyderabad (TS). My above said client purchases the above said house property from her Mother Mrs. Abida Begum, W/o. Mr. Ahmed Sayeed through a Registered Sale Deed bearing D.No. 1014 of 2012, Dt. 30th day of April, 2012 duly Registered at the Office of the SRO, Balanagar, RR District, bounded by North: Open to Sky; South: Stair Case & Open to Sky; East: Open to Sky & West: Open to Sky, including Parking area. The boundaries for the entire building is by North: 60' wide Road; South: House of Neighbours; East: Plot No. 113 & West: Plot No. 114. After the purchase my above said client has taken the peaceful possession of the above said portion of house and let out the same on rent. That now and then some people are coming to the house of my client and making enquiries about the selling of the total house property including the share of client's property, saying that the total house is under sale. As a matter of fact the total building is purchased by two different persons. A part of the house (Half of the property) FIRST FLOOR as stated above was purchased by my above said client and the remaining half was by some other persons. My client is not at all interest to sell her share of the property from the above said building. My client has not given any authority to any person or persons for the sale of her share of property in the above said building. And if any person or persons enters into any agreement for the purchase of the total building including the share of my above said client with fraudulent person or persons for the purchase of total house property it is at their risk and cost. My client is not at all held responsible for such fraudulent activities and such illegal document/s will not bind my client, as the same is illegal, null and void and do not hold any legal sanctity under the law. My client will not bind on such transactions and hold no responsibility. My client will take appropriate legal action as per the law both civil and criminal against the said person or persons. And therefore, the general public is hereby alerted and warned not to enter into any sort of agreements/ transactions with any unknown person/s or others who hold fake documents pertaining to the above said property of my above said client.

Sd/- **G.V.R.V. REDDY,** B.A.LLB, Advocate
at 6-3-609/10, Anand Nagar, Khairatabad,
Hyderabad-4, **Cell: 9849030620.**